మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే మర్రి పరామర్శ

తిమ్మాజిపేట : గుమ్మకొండలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మర్రి

తిమ్మాజిపేట/తాడూరు, ఆగస్టు 2 : తిమ్మాజిపేట మండలం గుమ్మకొండ, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో మృతుల కుటుంబాలను నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. గుమ్మకొండ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన విలేకరి రాజశేఖర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అదేవిధంగా పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల తల్లిని కోల్పోయిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. అదేవిధంగా తాడూరు మండలం ఎంగంపల్లిలో పదిహేను రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోడెల మల్లేశ్ కుటుంబాన్ని, అదే గ్రామానికి చెందిన హన్మంత్‌రావుల కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మల్లేశ్ కుటుంబానికి తనవంతుగా అన్ని విధాలుగా ఆదుకుంటానని చెప్పారు. మృతుడి భార్య అనితకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, బాలగౌడ్, అనిల్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, లక్ష్మయ్య, చిన్న రాములు, శేఖర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సుజాత, జైపాల్‌రెడ్డి, బాలవెంకటయ్య ఉన్నారు.

'స్వచ్ఛదనం - పచ్చదనం' విజయవంతం చేయాలి

- కల్వకుర్తి ఆర్డీవో శ్రీను

పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతున్న ఆర్డీవో

కల్వకుర్తిరూరల్, ఆగస్టు 2 : ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కల్వకుర్తి ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి శ్రీను సూచించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట్రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సోమవారం నుండి ప్రారంభంకానున్న కార్యక్రమానికి సంబంధించి పంచాయతీ కార్యదర్శులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మొదటి గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ర్యాలీలు నిర్వహించిన అనంతరం గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఐదు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో సునిత, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఎంపీడీవో ఆంజనేయులు

బాలికలతో మాట్లాడుతున్న ఎంపీడీవో

లింగాల, ఆగస్టు 2 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. గురువారం ఉదయం అల్పాహారం వికటించి దాదాపు 20మంది విద్యార్థినులకు స్వల్ప అస్వస్థతకు గురైన కారణాలను వార్డెన్ మంగమ్మను అడిగారు. అనంతరం విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాల ఆవరణలో మురుగునీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ప్రతిఒక్కరినీ భాగస్వాములను చేయాలి

- జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి కృష్ణ

లింగాల, ఆగస్టు 2 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 'స్వచ్ఛదనం-పచ్చదనం'లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేసి మొక్కలను నాటించాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి కృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులచే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాగునీటి సమస్య రాకుండా, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రతి రోజు గ్రామాలలో శానిటేషన్ దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, పంచాయతీ ప్రత్యేకాధికారులు నాగార్జునరెడ్డి, ఎంపీవో చంద్రశేఖర్, ఏపీవో హిమాంఅలీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రామాలయ కమిటీ ఎన్నిక

బల్మూరు, ఆగస్టు 2 : మండలంలోని అనంతవరంలో రామాలయ కమిటీని వికాస తరంగిణి సభ్యులు కొండల్‌స్వామి, జమాల్‌పూర్ చిన్న జహంగీర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నర్సింగ్‌రావు, అధ్యక్షుడిగా పద్మయ్య, కోశాధికారిగా రాజేశ్, ఉపాధ్యక్షులుగా వెంకట్‌స్వామి, ఎల్లగౌడ్, బాలయ్య, కాశన్న, నాగేశ్వర్‌జీ, మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా సహదేవు, తిరుపతయ్య, ఎల్లస్వామి, పరమేశ్, బొందయ్య ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శులుగా ఎర్రయ్య, కార్తీక్, పీ.శ్రీను, వెంకట్‌స్వామి, బాలనారాయణ, కృష్ణయ్య, మైబు, గౌరవ సలహా దారులుగా కృష్ణయ్య, కాశన్న, సుల్తాన్‌జీ, శ్రీను, వెంకట్‌స్వామి, ఈశ్వరయ్య, సైదులు, చెన్నయ్య, నారాయణ, మసధు, నాగేశు, బాలరాజు, ఉస్సేన్, రాములు, గౌరవ సభ్యులుగా వెంకటేశ్, రమేశ్‌జీ, చంద్రయ్య, వెంకటయ్య, నర్సింహ, శ్రీశైలం, శంకర్, అంకురి ఎల్లస్వామి, బాలరాజు, రవికుమార్, బుడ్డయ్య, అర్జునయ్య, లింగమయ్య, మల్లయ్య, పోషల్, రాము లు, బాలయ్య, శివశంకర్, శ్రీను, లింగస్వామి, శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు ఉన్నారు.

పాఠశాలను పునఃప్రారంభించాలి

చారకొండ, ఆగస్టు 2 : మండలంలో జేపల్లి పంచాయతీ పరిధిలోని నెమలిగుట్ట తండాలో ప్రాథమిక పాఠశాలను పునఃప్రారంభించాలని యువనేత అశోక్ రాథోడ్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్‌రాథోడ్ మాట్లాడుతూ గిరిజన బిడ్డలకు ప్రభుత్వ విద్య అందని ద్రాక్షగా మారిందని, మూతపడిన ప్రభుత్వ పాఠశాలను వెంటనే ఉపాధ్యాయులను నియమించి పాఠశాలను పునఃప్రారంభించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం

- వైద్యాధికారి అనిల్‌కుమార్
- కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

కల్వకుర్తి రూరల్ : మహిళలకు తల్లిపాల గురించి వివరిస్తున్న వైద్య సిబ్బంది

లింగాల, ఆగస్టు 2 : తల్లిపాలలో అధిక పోషకాలు ఉంటాయని, బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు పట్టించాలని వైద్యాధికారి అనిల్‌కుమార్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మండలంలో అంబట్‌పల్లి, దారారం అంగన్‌వాడీ కేంద్రాల్లో వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత చాలా మంది తల్లులు పాలు రావడం లేదని డబ్బాపాలు అలవాటు చేస్తున్నారని అలాంటి అలవాటు బిడ్డా ఆరోగ్యానికి హానికరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వచ్చే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు తీసుకోవాలన్నారు. అంతకుముందు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, హెల్త్ అసిస్టేంట్ రాంచందర్ పాల్గొన్నారు.

తోటపల్లిలో..

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 2 : పుట్టిన నవజాత శిశువుకు గంట లోపు తల్లిపాలను అందించాలని తల్లిపాల ద్వారా శిశువుకు రోగ నిరోధక శక్తి లభిస్తుందని తోటపల్లి పీహెచ్‌సీ, అంగన్‌వాడీ సిబ్బంది అన్నారు. శుక్రవారం మండలంలోని తోటపల్లి అంగన్‌వాడీ ఆధ్వర్యంలో తల్లిపాలవారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలింతలు ఆరు నెలల వరకు చిన్నారికి తల్లిపాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మంగమ్మ, ఏఎన్ఎం మంజుల, పద్మ, ఆశ కార్యకర్త నాగమణి, బాలింతలు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, ఆగస్టు 2 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని మాధవానిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ అవగాహన కల్పించారు. అంతకుముందు తల్లిపాల వారోత్సవాలపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్స్ చంద్రకళ, జ్యోతి, మంజుల, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఆగస్టు 2 : మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మండలంలోని ఆవంచ గ్రామంలో చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ బాలమణి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు ఇవ్వాలని, పాలు ఇవ్వడంతో మహిళలకు రొమ్ము క్యాన్సర్ దరి చేరదన్నారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్ర మం చేపట్టారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాణి, టీచర్లు సరిత, శారద, సత్యమ్మ ఉన్నారు.

లింగాల : అంబట్‌పల్లిలో తల్లిపాల వారోత్సవాలు

అమ్రాబాద్ : మాధవానిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

తిమ్మాజిపేట : ఆవంచలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

కళాశాల పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 2: దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. నాగర్‌కర్నూల్ మున్సిపల్‌లోని ఉయ్యాలవాడలో శుక్రవారం చేపట్టిన డ్రైడే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు వార్డుల్లో ర్యాలీగా వెళ్లి ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తుండగా కలెక్టర్ సైతం డ్రైడే ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, డ్రైనేజీ, కాల్వల్లో చమురు బాల్స్ వదలడం, నీటి వనరులను శుభ్ర పరచడం గురించి ప్రజలకు వివరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ నరేశ్‌బాబు, మున్సిపల్ చైర్పర్సన్ కల్పన, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణ పనులను పూర్తి చేయాలి

మెడికల్ కళాశాల నూతన భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ కాంట్రాక్టర్లకు సూచించారు. శుక్రవారం ఉయ్యాలవాడ సమీపంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను, ప్రొఫెసర్ల వసతి గృహాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థుల తరగతుల నిర్వహణకు అన్ని విధాలా ఆగస్టు 15వ తేదీ నాటికి సిద్ధం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. మెడికల్ కళాశాలలో ప్రస్తుతం రెండు బ్యాచ్‌లకు చెందిన మొదటి, రెండో బ్యాచ్‌లకు చెందిన 300 మంది విద్యార్థులు ఎంపీపీ తరగతులు ప్రస్తుత భవనంలో నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరానికి మెడికల్ కళాశాలకు మరో 150మంది విద్యార్థులతో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ తరగతులు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయన్నారు. పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రమాదేవి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గౌసియా, అసిస్టెంట్ డైరెక్టర్ గౌస్, ఆర్‌అండ్‌బీ డీఈ రమాదేవి, దాస్ కన్స్ట్రక్షన్స్ టెక్నికల్ అసిస్టెంట్ వీరేశ్ ఉన్నారు.

ప్రపంచ అవార్డు గ్రహీతకు సన్మానం

విక్టోరియాను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఆగస్టు 2 : ఇంగ్లిష్ ఛానల్ ఈదు తొలి తెలుగు మహిళగా ప్రపంచ రికార్డు సాధించిన గంధం విక్టోరియాను శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఆమనగల్లు మండలానికి చెందిన విక్టోరియా ఇంగ్లాండ్ నుంచి ఫ్రాన్స్ వరకు అట్లాంటిక్ మహాసముద్రం ఈదారు. తెలుగు మహిళగా రికార్డు సాధించిన విక్టోరియా ఎమ్మెల్యేను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి విక్టోరియాను శాలువాలతో సత్కరించారు. మరిన్ని రికార్డులు సాధించేలా ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సాంకేతికతను ఉపయోగించుకోవాలి

- డీఎస్పీ శ్రీనివాసులు

తిమ్మాజిపేట, ఆగస్టు 2 : ప్రాథమిక స్థాయి నుంచే సాంకేతికతను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా స్వేచ్ఛ, యువజాగృతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.1.10 లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతిని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈ తరగతులను ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. దీనిని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఈ తరగతిని ఏర్పాటు చేసినట్లు విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ చైర్మన్ వాసుదేవరావు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్-రంగారెడ్డి జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలని దత్తత తీసుకొని వాటికి కావాల్సిన మౌలిక వసతులు సమకూరుస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసులు, ఎస్సై నరేందర్‌రెడ్డి, యువజాగృతి ఫౌండేషన్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, శేషగిరిరావు, పరమేశ్, బాలకృష్ణ, కార్తీక్, జోసెఫ్‌రెడ్డి, బాలస్వామి పాల్గొన్నారు.

సివిల్ కోర్టు చట్టం బిల్లును ఉపసంహరించుకోవాలి

- ఆర్డీవోకు న్యాయవాదుల వినతి

కల్వకుర్తి ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

కల్వకుర్తి, ఆగస్టు 2 : అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ సివిల్ కోర్టు చట్టం -2024 బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆర్డీవో, తాసీల్దార్‌లకు వినతిపత్రాలను అందజేశారు. సవరణ బిల్లు అమలు జరిగితే గ్రామీణ స్థాయిల్లో ఉన్న సివిల్ కోర్టులలో కేసులు తగ్గి జిల్లా కోర్టుల్లో కేసులు పెరగడంతో సామాన్య కక్షిదారులు తీవ్రంగా ఇబ్బందులు పడతారని వినతిలో న్యాయవాదులు పేర్కొన్నారు. ఎవరినీ సంప్రదించకుండా ప్రభుత్వం అనాలోచితంగా తెలంగాణ సివిల్ కోర్టు నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని మండిపడ్డారు. నూతన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మీనారాయణ, చిందం కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, వెంకట్‌రమణ, వెంకటేశ్వర్‌రావు, భాస్కర్‌రెడ్డి, అమరేందర్, లక్ష్మణ్‌రాజ్, వెంకటేశ్, మల్లేశ్, రాంగోపాల్, జయంత్‌కుమార్, నాగరాజు, ప్రశాంత్, సత్యం, ఆంజనేయులు, శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

డ్రాగన్ ఫ్రూట్ తోట పరిశీలన

తిమ్మాజిపేట, ఆగస్టు 2 : మండలంలోని గొరిటలో రైతు మురళీధర్‌రెడ్డి సాగు చేస్తున్న డ్రాగన్‌ఫ్రూట్ తోటను డీఆర్డీవో ఓబులేశు శుక్రవారం పరిశీలించారు. పండల్స్ (పందిరి పద్ధతి) కోసం ఈజీఎస్ నుంచి రూ.1.10 లక్షలు మంజూరు చేయగా వాటిని పరిశీలించి సంబంధిత రైతుతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రాగన్‌ఫ్రూట్ తరహాలో కూరగాయలు, పండ్ల తోటలను రైతులు సాగు చేయాలని, దీని ద్వారా రైతుకు నిరంతరం ఆదాయం వస్తుందన్నారు. పందరి సాగుకు ఈజీఎస్ ద్వారా ప్రభుత్వం చేయూతనిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మీదేవి, ఏపీవో సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి

ఊర్కొండ, ఆగస్టు 2 : ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందిన ఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన ఎర్రొల్ల చంద్రయ్య(24) తండ్రి ఎర్రొల్ల లక్ష్మయ్య తమ సొంత ట్రాక్టర్‌పై శుక్రవారం కల్వకుర్తికి వెళ్లి వేరుశనగల బస్తాలు వేసుకొని వస్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి 167వ జాతీయ రహదారి పక్కల గుంతలో పడింది. దీంతో ఎర్రోల్ల చంద్రయ్య అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి లక్ష్మయ్యకు గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

వ్యక్తి అదృశ్యం

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 2 : కల్వకుర్తి పట్టణం బాల్‌రాంనగర్ కాలనీకి చెందిన ఎండీ నిరంజన్ అదృశ్యమైనట్లు అతడి కుమారుడు అన్వర్ శుక్రవారం తెలిపాడు. గత నెల 25వ తేదీన కల్వకుర్తి పట్టణంలోని తమ ఇంటి నుంచి బయటకు వెళ్లిన నిరంజన్ తిరిగి ఇంటికి రాకపోవడంతో తమ బంధువుల ఇళ్లలో, వేరే గ్రామాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

ఉత్తమ సేవలతో గుర్తింపు

వెల్దండ, ఆగస్టు 2 : సమాజానికి దిక్సూచి లాంటి వారు ఉపాధ్యాయులని వారు చేసే సేవలతోనే గుర్తింపు లభిస్తుందని వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ అన్నారు. శుక్రవారం వెల్దండ ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందుతున్న జైపాల్‌రెడ్డికి పూలమాల వేసి సన్మానించారు.

అటవీశాఖలో బదిలీలు

అమ్రాబాద్, ఆగస్టు 2 : అటవీశాఖలో జరిగిన బదిలీలలో భాగంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వుకు నూతన రేంజ్ అధికారులు బదిలీపై వచ్చారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వచ్చిన అధికారులకు జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

ఊర్కొండ : పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచులు

వెల్దండ పోలీస్ స్టేషన్‌లో నాయకులు

ఊర్కొండ, ఆగస్టు 2 : మండలంలోని ఊర్కొండ, తిమ్మన్నపల్లి, గునగుంట్లపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచులను శుక్రవారం తెల్లవారుజామున స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. గత తెలంగాణ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి అప్పులు చేసి అభివృద్ధి పనులను చేయగా ఆ పనులకు సంబంధించి బిల్లులు ఇంకా రాకపోవడంతో తెలంగాణ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టారు. అందుకు ముందస్తుగా అరెస్టు వారిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసినవారిలో మాజీ సర్పంచులు కొమ్ము రాజయ్య, ఆంజనేయులు, సుదర్శన్ ఉన్నారు.

కల్వకుర్తి/వెల్దండ మండలాల్లో..

కల్వకుర్తి రూరల్/వెల్దండ, ఆగస్టు 2 : కల్వకుర్తి, వెల్దండ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల బీఆర్ఎస్ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సర్పంచ్‌లు తమ గ్రామాల్లో చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో బీఆర్ఎస్ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికమన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, ఆగస్టు 2 : గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులను విడుదల చేయకుండా తాజా మాజీ సర్పంచులను అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అని సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎస్‌కే ఖాజా అన్నారు. శుక్రవారం పెంట్లవెల్లి మండలంలోని పలు గ్రామాల తాజా మాజీ సర్పంచులను పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ఎస్‌కే ఖాజాను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారనే విషయం గ్రామంలో తెలియడంతో మాజీ సర్పంచ్‌కు మద్దతుగా గ్రామస్తులు పోలీసు స్టేషన్ రావడంతో కొంత ఉద్రిక్తత నెలకొన్నది. గ్రామస్తులు మాజీ సర్పంచ్ ఏమి తప్పు చేశాడని పోలీసు స్టేషన్‌కు తీసుకొనివచ్చారని వారు పోలీసులను ప్రశ్నించారు. గ్రామాల అభివృద్ధికి పాటుపడకుండా అక్రమ అరెస్టులతో అభివృద్ధిని అడ్డుకోవడం న్యాయమైనది కాదన్నారు. గ్రామస్తుల నుంచి ఒత్తిడి పెరగడంతో సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడిని సొంత పూచీకత్తుపై వదలిపెట్టారు.

ఎస్సీ వర్గీకరణపై సంబురాలు

కోడేరులో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కోడేరు/కొల్లాపూర్, ఆగస్టు 2 : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల కోడేరు, కొల్లాపూర్ మండలాలకు చెందిన ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఆయా మండల కేంద్రాల్లో శుక్రవారం పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు మందకృష్ణ మాదిగ ఎస్సీల అభ్యున్నతే ధ్యేయంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇన్నాళ్లు చేసిన పోరాటం ఫలిత